ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 21.07.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంట్ సజావుగా జరిగేలా చూసే బాధ్యత ప్రభుత్వం, ప్రతిపక్షం రెండింటిపైనా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు.
2. కేరళలో పొడ సూపిన నిఫా వైరస్ వ్యాప్తి చెందకుండా తక్షణం ప్రజారోగ్య చర్యలు తీసుకోవాలని కేంద్రం కేరళ ప్రభుత్వాన్ని కోరింది.
3. రానున్న మూడు రోజుల్లో దేశంలో అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.
4. మహిళల ఆసియా కప్ టీ20 క్రికెట్ టోర్నమెంట్ లో భారత జట్టు ఈరోజు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పై 78 పరుగుల తేడాతో గెలుపొందింది.

**EVE ALL PARTY MEETING:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు రేపు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈరోజు ఢిల్లీలో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. సమావేశం అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు , పార్లమెంట్ సజావుగా జరిగేలా చూసే బాధ్యత ప్రభుత్వం, ప్రతిపక్షం రెండింటిపైనా ఉందని అన్నారు. ఏ అంశం పైన అయినా నిస్సంకోచంగా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. సభ నిర్వహణ కోసం అమూల్యమైన సలహాలు , సూచనలు చేసినందుకు వివిధ పార్టీల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు. బడ్జెట్ సమావేశాలు సజావుగా జరిగేలా అన్ని పార్టీల వారు సహకరించాలని ఆయన కోరారు. కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్ , అర్జున్ రామ్ మేఘ్వాల్, జేపీ నడ్డా, చిరాగ్ పాశ్వాన్, రాందాస్ అథ్వాలే, కాంగ్రెస్ నాయకులు జయరాం రమేష్ గౌరవ్ గోగోయ్, NCP నేత ప్రఫుల్ పటేల్, DMK నేతలు TR బాలు తిరుచి శివ , ఆమ్ ఆద్మి పార్టీ నాయకుడు సంజయ్ సింగ్ , AIMIM MP అసదుద్దీన్ ఓవైసీ మొదలైన వారు సమావేశానికి హాజరయ్యారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు రేపు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈరోజు ఢిల్లీలో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో పార్లమెంట్ ఉభయ సభలు సజావుగా సాగేందుకు ప్రభుత్వం అన్ని రాజకీయ పార్టీల సహకారం కోరింది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు రేపు ప్రారంభమవుతాయి. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రేపు పార్లమెంట్‌లో ఆర్థిక సర్వేను ప్రవేశపెడతారు.ఆర్థిక సర్వే ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలపై గణాంక సమాచారాన్ని , విశ్లేషణను అందిస్తుంది. ఇది ఉపాధికి సంబంధించిన డేటాను కూడా అందిస్తుంది. GDP వృద్ధి, ద్రవ్యోల్బణం వివరాలను కూడా తెలియజేస్తుంది. ఆర్థిక మంత్రి ఎల్లుండి లోక్‌సభలో 2024-25 కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెడతారు.

నరేంద్ర మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చినతరువాత ప్రవేశపెట్టే తొలి బడ్జెట్ ఇది. ఈ సెషన్‌లో ప్రభుత్వం ఆరు కొత్త బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. వీటిలో విపత్తుల నిర్వహణ సవరణ బిల్లు , బాయిలర్స్ బిల్లు, భారతీయ వాయుయాన్ విధేయక్ బిల్లు, కాఫీ బిల్లు, రబ్బరు బిల్లు ఉన్నాయి. **(NSD)**

**CENTRE - KERALA NIPAH**: కేరళలో పొడ సూపిన నిఫా వైరస్ వ్యాప్తి చెందకుండా తక్షణం ప్రజారోగ్య చర్యలు తీసుకోవాలని కేంద్రం కేరళ ప్రభుత్వాన్ని కోరింది. మల్లపురం జిల్లాలో 14 సంవత్సరాల బాలుడు నీఫా వైరస్ ఇన్ఫెక్షన్ తో చికిత్స పొందుతూ ఈరోజు మరణించడంతో ప్రభుత్వం అప్రమత్తమైంది. మహమ్మారి వ్యాధుల స్పందన బృందం కేరళకి వెళ్లి ఈ కేసుపై విచారణ జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి సహకారం అందిస్తోంది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ వన్ హెల్త్ మిషన్ కి చెందిన ఈ బృందం ఈ వ్యాధి వ్యాప్తి నివారణకు అవసరమైన చర్యల కోసం సాంకేతిక సహాయాన్ని అందిస్తుంది కేరళలో గతంలో కూడా నిఫా వైరస్ వ్యాధి పొడచూపిందని 2023లో కూలీ కోడ్ జిల్లాలో ఈ కేసు నమోదయిందని కేంద్ర మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రజారోగ్య చర్యలు అమల్లోకి తీసుకురావాలని 12 రోజుల్లో వ్యాధి వల్ల మరణించిన బాలుడితో సన్నిహితంగా మెలగిన వారిని గుర్తించాలని క్వారంటైన్ విధించాలని కేంద్రం సూచించింది. **(NSD)**

**NEET UG – STUDENTS**: NEET UG 2024 పరీక్షకు దేశవ్యాప్తంగా 23 లక్షల మందికి పైగా హాజరయ్యారు. వారిలో 2321 మంది విద్యార్థులకు 700 లేదా అంతా కంటే ఎక్కువ మారకలు లభించాయి. ఈ విద్యార్థులు దేశంలో విదేశాల్లో 1404 కేంద్రాల్లో పరీక్షకు హాజరయ్యారని ప్రభుత్వ వర్గాలు తెలియచేశాయి. ఇవి 25 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల్లో 276 నగరాల్లో ఉన్నాయి. ఒకటి నుంచి 100 వరకు ర్యాంక్ వచ్చిన విద్యార్థులు 56 నగరాల్లో 95 కేంద్రాల్లో ఉన్నారు. **(NSD)**

**KISHANREDDY :** బీజేపీ మరోసారి గెలిస్తే రిజర్వేషన్లు తొలగిస్తారని , రాజ్యాంగాన్ని మారుస్తారని కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేసిందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు , కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉగ్రవాదం , కుటుంబ పాలన, అవినీతి పెరుగుతాయని ప్రజలు గ్రహించారు కాబట్టే బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రజలు ఓటు వేశారని కిషన్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ లో జిల్లా స్థాయి కార్యకర్తల సమావేశంలో కేంద్రమంత్రి ప్రసంగించారు. అధికారం, ఎన్నికలతో సంబంధం లేకుండా సంస్థాపరంగా ముందుకు వెళ్లే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ, అంబేద్కర్ ను పలుమార్లు అవమానించిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. 370 అధికరణ రద్దుతో జమ్మూ కశ్మీర్ లో జాతి వ్యతిరేక శక్తులను నిర్మూలించగలిగామని చెప్పారు. **(DD)**

**BANGLADESH-SC QUOTA**: బంగ్లాదేశ్ లో ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ ని చాలా వరకు రద్దు చేస్తూ సుప్రీం కోర్టు ఈ రోజు తీర్పునిచ్చింది. దేశవ్యాప్తంగా ఉద్యోగాల్లో రిసర్వేషన్ పై యూనివర్సిటీ విద్యార్థులు , పోలీసులకు మధ్య జరుగుతున్న ఘర్షణల్లో ఇంత వరకు 100 మంది మరణించారు. సుప్రీం కోర్టు తీర్పుతో ప్రభుత్వోద్యగాల్లో 1971

అమరవీరుల కుటుంబ సభ్యులకు ఇచ్చే కోటా 30 శాతం నుంచి 5 శాతానికి తగ్గింది. ఉద్యోగాల్లో కోటా వివక్షతో కూడుకుందని విద్యార్థులు నిరసన ప్రకటిస్తున్నారు. ప్రధానమంత్రి షేక్ హసీనా 2018లో కోటా రద్దు చేయగా దిగువ కోర్టు ఒకటి గత నెల కోటాను పునరుద్ధరించడంతో దేశవ్యాప్తంగా తీవ్ర నిరసన నెలకొంది. గత గురువారం నుంచి దేశంలో ఇంటర్నెట్ సస్పెండ్ చేశారు. హింసాత్మక ఘర్షణలు జరగడంతో ప్రభుత్వం curfew విధించి కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు జారీ చేసింది. (NSD)

**REV. INDIAN STUDENTS-BSF**: **ఇదిలా ఉండగా , బంగ్లాదేశ్ నుంచి 373** మంది భారతీయ విద్యార్థులు , ముగ్గురు నేపాలీ విద్యార్థులు త్రిపురలో సమీకృత సరిహద్దు చెక్ పోస్ట్ దాటి స్వదేశానికి తిరిగి వచ్చారు. బంగ్లాదేశ్ లో హింసాకాండ నేపథ్యంలో శాంతి భద్రతా పరిస్థితి క్షీణించడంతో వారు స్వదేశానికి తిరిగి వస్తున్నారని త్రిపుర ఫ్రాంటియర్ ఇన్స్పెక్టర్ జనరల్ పటేల్ పియూష్ పురుషోత్తం దాస్ చెప్పారు. శ్రీమంత్ పూర్ అఖౌరా చెక్ పోస్ట్ ల నుంచి ఈ రోజు మరింత మంది తిరిగి వస్తారని భావిస్తున్నారు. దీనితో సరిహద్దు భద్రతా దళం సరిహద్దుల వద్ద భద్రతను నిగహాను పటిష్టం చేసింది. భారత బంగ్లా 856 కిలోమీటర్ల సరిహద్దులో ఇంతవరకు 95 శాతం మేరకు కంచె నిర్మాణం పూర్తి చేశారు. (NSD)

**IMD RAIN**: ఈనెల 25వ తేదీ వరకు గుజరాత్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది ఉత్తరఖండ్లో ఈవేళ రేపు భారీ వర్షాలు కురుస్తాయి రానున్న ఐదు రోజుల్లో కొంకన్ గోవా మధ్య మహారాష్ట్ర గుజరాత్ మధ్యప్రదేశ్లో అతిబరి వర్షాలు పడతాయని హెచ్చరించింది ఛత్తీస్గఢ్ కర్ణాటక కోస్తా ప్రాంతాల్లో ఈరోజు అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయి కర్ణాటక కేరళ మాహే మరాఠవాడ ఆంధ్ర ప్రదేశ్ లో కోస్తా ప్రాంతం యానం తెలంగాణలో కూడా ఈవేళ భారీ వర్షాలు కురుస్తున్నాయి ఈశాన్య భారతదేశంలో కూడా రానున్న ఐదు రోజుల్లో ఒక మోస్తరు వర్షాలు ఉరుములతో కూడిన జల్లులు పడతాయని హెచ్చరించారు గుజరాత్ లో సూరత్, నవ్సారి, వాల్సద్, డ్యామన్, దాద్రానగర్ హవేలి, పోరుబందర్, జునాఘడ్, ద్వారకా, గిర్ సోమ్ నాథ్ జిల్లాల్లో జాతీయ విపత్తు నిర్వహణ దళానికి చెందిన 10 బృందాలను మోహరించారు రానున్న 24 గంటల పాటు ఈ జిల్లాలకు భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ ప్రకటించింది. (NSD)

**WEATHER :** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం అల్పపీడన ద్రోణి ప్రభావంతో బలహీన పడింది. ఇది వాయువ్య దిశగా ఛత్తీస్ గఢ్ వైపు ప్రయాణిస్తూ వచ్చే 12 గంటల్లో మరింత బలహీనపడే అవకాశలున్నాయని భావిస్తున్నారు. తెలంగాణ రుతుపవనాల ప్రభావం అధికంగా ఉందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఆదిలాబాద్ , కొమురంభీం ఆసిఫాబాద్ , మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఈ రోజు భారీ వర్షపాతం నమోదయ్యాయే అవకాశలున్నాయని అంచనా వేసింది. 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తూ తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షపాతం వచ్చే 3 రోజుల్లో నమోదయ్యే అవకాశలున్నట్లు వాతావరణ కేంద్రం తెలియజేసింది.

ఇదిలా ఉండగా భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో గోదావరి నది నీటిమట్టం పెరగడంతో మొదటి ప్రమాద హెచ్చరికను కొంత సేపటి క్రితం జారీ చేశారు. నదిలో నీటి మట్టం 43 అడుగులకు చేరుకున్నట్లు తెలుస్తోంది.

**WOMEN CRICKET RESULT:** మహిళల ఏషియా కప్ టి20 క్రికెట్ టోర్నమెంట్ లో భారత జట్టు వరుస విజయాల పరంపరను కొనసాగిస్తూ ఈరోజు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పై 78 పరుగుల తేడాతో గెలిచింది శ్రీలంకలోని దంబుల్లాలో జరిగిన మ్యాచ్లో టాస్ ఒడి ముందు బాటింగ్ చేసిన భారత జట్టు 5 వికెట్లను నష్టానికి 21 పరుగులు చేశారు బదులుగా 20 ఓవర్లలో ఏడు వికెట్లు కోల్పోయి కేవలం 123 పరుగులు చేయగలిగింది దీంతో భారత మహిళల జట్టు రెండు మ్యాచ్లో విజయం సాధించి నాలుగు పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉంది. **(NSD)**

**EVE ALL PARTY MEETING:** Ahead of the Budget session of Parliament beginning tomorrow, the government today held an all-party meeting to ensure the smooth functioning of both the Houses. Talking to reporters after the meeting, Parliamentary Affairs Minister Kiren Rijiju said the government is ready to debate any issue with an open heart. He emphasized that it is the responsibility of both the government and opposition to run Parliament smoothly. Mr. Rijiju also expressed gratitude to the floor leaders of the parties who provided valuable suggestions. He requested everyone to cooperate for the smooth functioning of the Budget session. Union Ministers Rajnath Singh, Arjun Ram Meghwal, JP Nadda, Chirag Paswan, Ramdas Athawale, and Congress leaders Jairam Ramesh and Gaurav Gogoi, NCP leader Praful Patel, DMK leaders T R Baalu and Tiruchi Siva, Aam Aadmi Party leader Sanjay Singh, and AIMIM MP Asaduddin Owaisi were among those who attended the meeting. The Budget Session of Parliament will begin tomorrow. Finance Minister Nirmala Sitharaman will table the Economic Survey in Parliament tomorrow. The Economic Survey provides statistical information and analysis on various sectors of the economy. It also provides data on employment, GDP growth, and inflation. The Finance Minister will present the Union Budget 2024-25 in the Lok Sabha on Tuesday. It will be the first budget of the Narendra Modi Government in its third term. Last month, while addressing the joint sitting of both the Houses of Parliament, President Droupadi Murmu had asserted that this budget will be an effective document of the government’s far-reaching policies and futuristic vision. Government is likely to introduce six new bills in this session. These include Disaster Management (Amendment) Bill, The Boilers Bill, The Bhartiya Vayuyan Vidheyak, The Coffee (Promotion and Development) Bill and The Rubber (Promotion and Development) Bill. Suparna Saikia, Akashvani News, Delhi.

**CENTRE - KERALA NIPAH :** The Centre has advised Kerala government to implement immediate public health measures to control the spread of Nipah virus. A 14-year-old boy from Malappuram district, who was undergoing treatment for Nipah virus infection, passed away today. A multi-member joint outbreak response team from the National One Health Mission of the Union Health Ministry will be deployed to support the state in investigating the case, identifying epidemiological linkages, and providing technical assistance. The Ministry mentioned that outbreaks of Nipah Virus Disease have occurred in Kerala previously, with the most recent one in 2023 in the Kozhikode district. Fruit bats are the typical reservoir of the virus, and humans can become infected by inadvertently consuming bat-contaminated fruits. The Center has advised the state to implement public health measures, such as active contact tracing over the past 12 days, strict quarantine of contacts associated with the case, and isolation of any suspected cases.

**INDIAN STUDENTS-BSF:** The BSF today said that as many as 373 Indian students and three Nepali students have crossed over from the two Integrated Check Posts (ICP) in Tripura yesterday from Bangladesh. Due to the violent anti-quota stir in Bangladesh since last few days and growing law and order situation the students are returning back to their motherland. Addressing the media, Inspector General of Tripura Frontier, Patel Piyush Purusottam Das said that around 300 students returned from the Srimantpur Integrated Check post in Sonamura district; while 76 returned via Akhaura ICP. He said, another batch of 300 students will return to the country from the two ICPs in Tripura today. Large number of Indian students are pursuing